




పొగమంచు కమ్మేసింది

ప్రస్తుతం ఉష్ణోగ్రతలు రోజురోజుకు పడిపోతున్నాయి. దీంతో పొగమంచు కమ్మేసి ఆహ్లాదకర వాతావరణం కనిపిస్తుంది. జడ్చర్ల మున్సిపాలిటీతో పాటు మిడ్జిల్, జడ్చర్ల, నవాబుపేట మండలాల్లో దట్టమైన పొగమంచు కమ్మేసి ఆయా ప్రాంతాలు కశ్మీర్, ఊటీలను తలపిస్తున్నాయి. శనివారం ఉదయం 8గంటలైనా భానుడి జాడలేకుండా పోయింది. దీంతో 44, 167వ నంబరు జాతీయ రహదారులపై వెళ్లే వాహనదారులు లైట్లు వేసుకొని వెళ్తున్నారు. దినసరి కూలీలు, చిరువ్యాపారులు మంచులోనే పనులు ప్రారంభించారు. పొగమంచు దట్టంగా కమ్మేయడంతో ప్రజలు కాస్త ఇబ్బందులు పడ్డారు. – జడ్చర్ల టౌన్/ మిడ్జిల్

క్లుప్తంగా

సీనియర్ సిటిజన్ ఫోరం కార్యవర్గం ఎన్నిక

నవాబుపేట: మండల కేంద్రంలో శనివారం సీనియర్ సిటిజన్ ఫోరం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. సీనియర్ సిటిజన్ ఫోరం అధ్యక్షుడిగా చిగుళ్లపల్లి నర్సింహులు, ప్రధానకార్యదర్శిగా చౌదరి వెంకటేశ్వరప్ప, కోశాధికారిగా వేణునాథం, ఉపాధ్యక్షులుగా సరస్వతీ, ఆనందం, వెంకటమ్మ, కార్యదర్శులుగా ఆగీరు అశోక్, యాదయ్య, శివకళను ఎన్నుకున్నట్లు ఆ సంఘం జిల్లా ప్రధానకార్యదర్శి నాగభూషణం తెలిపారు.

ఒత్తిళ్లను నియంత్రించొచ్చు

చిన్నచింతకుంట: ధ్యానంతో మానసిక ఒత్తిళ్లను నియంత్రించొచ్చు అని ఆయుష్మాన్ భారత్ సాధకులు శ్రీనివాసులు అన్నారు. శనివారం అంతర్జాతీయ ధ్యాన దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక జెడ్పీహెచ్‌ఎస్ గ్రౌండ్‌లో పాఠశాల, జూనియర్ కళాశాల విద్యార్థులకు ధ్యాన కార్యక్రమం నిర్వహించారు. జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రసన్న రాణి, జెడ్పీహెచ్‌ఎస్ హెచ్‌ఎం మాధవి తదితరులున్నారు.

భూత్పూర్: ధ్యానంతోనే ఏకాగ్రత, మానసిక ప్రశాంతత కలుగుతుందని యోగ శిక్షకుడు బస్వరాజ్ గౌడ్ అన్నారు. మద్దిగట్ల కప్పెటలో ప్రాథమికోన్నత పాఠశాలలో ఉపాధ్యాయులు, విద్యార్థులు ధ్యానం చేశారు. హెచ్‌ఎం వెంకట్ నారాయణ, శ్రీనివాస్, అరుణదేవి ఉన్నారు.

జడ్చర్ల టౌన్: కోడ్గల్ జెడ్పీహెచ్‌ఎస్‌లో యోగ ఉపాధ్యాయుడు తాహెర్ విద్యార్థులతో ధ్యానంచేయించారు. టీచర్లు పాల్గొన్నారు.

నాణ్యతగా పనులు చేయాలి

కోయిల్‌కొండ: గార్లపహాడ్ ప్రాథమిక పాఠశాలలో ఎన్‌ఆర్‌ఈజీఎస్ నిధులు రూ.2లక్షలతో నిర్మిస్తున్న మరుగుదొడ్ల నిర్మాణాన్ని నాణ్యతగా చేపట్టాలని ప్రధానోపాధ్యాయులు స్వప్న కాంట్రాక్టర్‌కు సూచించారు. శనివారం పాఠశాల ఆవరణలో ఉపాధ్యాయులు, గ్రామస్థులతో కలిసి భూమిపూజ చేశారు.

బీజేపీ వైపు మొగ్గు

గండీడ్: పార్టీ బలోపేతానికి బూత్‌స్థాయి నుంచే పునాదులు వేయాలని బీజేపీ జిల్లా గిరిజన మోర్చ ప్రధానకార్యదర్శి, మాజీ మండలాధ్యక్షుడు ప్రభునాయక్ పేర్కొన్నారు. శనివారం మండలంలోని కస్లాపూర్ గ్రామంలో నూతన బూత్ కమిటీని ఎన్నుకున్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న రోజుల్లో ప్రజలు బీజేపీ వైపు మొగ్గు చూపుతున్నారన్నారు. దీన్ని దృష్టిలో ఉంచుకొని కేంద్ర ప్రభుత్వ విధివిధానాలను, పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. కస్లాపూర్ బూత్ కమిటీ అధ్యక్షుడిగా గుండ్యాల కృష్ణయ్య, ప్రధాన కార్యదర్శిగా మల్లేష్, బీఎల్‌ఏగా కేశవులును నియమించారు. శ్రీనివాస్‌గౌడ్, సంతోష్‌నాయక్, కావలి నర్సయ్య, భీమయ్య, సాయికుమార్, పవన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

రేపు ధర్నా

చిన్నచింతకుంట: మండలంలోని ఉంద్యాల గ్రామానికి అసంపూర్తిగా చేపట్టిన బీటీరోడ్డు నిర్మాణం పనులు త్వరగా పూర్తిచేయాలని బీజేపీ మండలాధ్యక్షుడు దశరత్, జిల్లా నాయకులు నంబిరాజు,కుర్వ రమేష్ డిమాండ్ చేశారు. శనివారం స్థానిక బీజేపీ కార్యాలయంలో వారు విలేకరులతో మాట్లాడారు. అధికారుల నిర్లక్ష్యానికి నిరసనగా ఈనెల 23వ తేదీ సోమవారం తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేపడుతామన్నారు. బీజేపి నాయకులు రాములు, నరసింహ, మహేష్, నరేందర్, బాలచంద్రుడు, రుతుకుమార్‌గౌడ్, రాము, చంద్రుడు, బాలస్వామి, శ్రీను ఉన్నారు.

ప్రజాసేవకే అంకితం

నవాబుపేట: నిరంతరం ప్రజాసేవకే తమ కుటుంబం అంకితమైందని ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి సోదరుడు, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు దుశ్యంత్‌రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని చౌడూర్, దేపల్లి, మెట్టుగడ్డతండా, కాకర్‌జాల్, గురుకుంట, లింగంపల్లి, లోకిరేవు గ్రామాల్లో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు బూట్లు పంపిణీ చేశారు.

సత్యభాస్కర్‌కు పదోన్నతి

మహబూబ్‌నగర్ ఎడ్యుకేషన్: స్థానిక ఎంవీఎస్ డిగ్రీ కళాశాలలో పీడీగా విధులు నిర్వహిస్తున్న సత్యభాస్కర్‌రెడ్డికి ప్రభుత్వం ప్రొఫెసర్‌గా పదోన్నతి కల్పిస్తూ ఉత్తర్వులు జారీచేసింది. శనివారం సత్యభాస్కర్‌రెడ్డిని పీయూ వీసీ జీఎన్ శ్రీనివాస్ ఘనంగా సన్మానించారు. రిజిస్ట్రార్ చెన్నప్ప, అధ్యాపకులు పాల్గొన్నారు.

రామానుజన్‌కు ఘన నివాళి



హన్వాడ మండలం చిన్నదర్పల్లిలో విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందజేస్తున్న ఉపాధ్యాయులు

- గణిత ఉపాధ్యాయులకు సన్మానం
- విద్యార్థులకు క్విజ్‌పోటీలు

సాక్షి, నెట్‌వర్క్: గణిత మేధావి రామానుజన్ జయంతిని పురస్కరించుకొని జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో విద్యార్థులకు గణిత క్విజ్ పోటీలు, గణితంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. పలుచోట్ల గణిత ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు.

■ మహబూబ్‌నగర్ జిల్లాలో ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల్లో గణితంలో దాగి ఉన్న ప్రతిభను గుర్తించేందుకు గణిత మేధావి రామానుజన్ జయంతిని పురస్కరించుకుని మండల స్థాయిలో 150 మంది విద్యార్థులకు పరీక్ష నిర్వహించారు. ఇందులో ఇంగ్లిష్ మీడియంలో బాదేపల్లి జెడ్పీ స్కూల్‌లో తులసీవర్ధన్, సుదీప్తి, కొల్లూర్ జెడ్పీ స్కూల్ సాయిచరణ్‌తేజ్, తెలుగు మీడియంలో హన్వాడ కేజీబీవీ విద్యార్థి పల్లవి, జెడ్పీ స్కూల్ చిన్నవార్వాల్ విద్యార్థి సిద్దు, జెడ్పీ స్కూల్ నేరళ్లపల్లి విద్యార్థి రాంచరణ్ ఎంపికయ్యారు. వీరు ఆదివారం హైదరాబాద్‌లో నిర్వహించే రాష్ట్రస్థాయి పరీక్షలో పాల్గొననున్నారు. వీరిని గణిత ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించి.. రాష్ట్రస్థాయిలో ప్రతిభచాటాలని ఆకాంక్షించారు.

■ మహబూబ్‌నగర్‌లోని వాగ్దేవి జూనియర్ కళాశాలలో జాతీయ గణిత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. గణిత అధ్యాపకులను ఘనంగా సన్మానించారు. కరస్పాండెంట్ వెంకట్‌రెడ్డి, ప్రిన్సిపాల్ జ్యోతినందన్‌రెడ్డి, రాఘవేందర్‌రావు ఉన్నారు.

■ మహబూబ్‌నగర్‌లోని శ్రీచైతన్య స్కూల్‌లో రామానుజన్ జయంతి సందర్భంగా విద్యార్థులు తయారుచేసిన ఆవిష్కరణలను ప్రదర్శించారు. విద్యార్థులకు ప్రశంసాపత్రాలను అందజేశారు. కార్యక్రమంలో శ్రీ చైతన్య స్కూల్ ఏజీఎం భాస్కర్ రెడ్డి, కోఆర్డినేటర్ రఘుబాబు, ప్రిన్సిపాల్ శ్రీధర్, డీన్ మహేష్, సీ బ్యాచ్ ఇన్‌చార్జి నౌషిన్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

■ జడ్చర్ల మండలంలోని బాదేపల్లి జెడ్పీహెచ్‌ఎస్‌లో విద్యార్థులకు గణిత క్విజ్ పోటీలు నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు చంద్రకళ, ఉపాయ పాల్గొన్నారు. మండలంలోని ఆలూరు జెడ్పీహెచ్‌ఎస్‌లో అవోపా ఆధ్వర్యంలో రామానుజన్ జయంతి పురస్కరించుకుని విద్యార్థులకు అవగాహన కల్పించారు. హెచ్‌ఎం యుగంధర్, అవోపా అధ్యక్షుడు మురళీకృష్ణ పాల్గొన్నారు.

■ రాజాపూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గణిత మేధావి రామానుజన్ జయంతిని నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. గణితానికి సంబంధించిన నృత్యాలను విద్యార్థులు చక్కగా ప్రదర్శించారు. రామానుజం కారు నెంబర్ 1729 ఆకృతిని ప్రదర్శించారు. విద్యార్థులు ప్రదర్శించారు. హెచ్‌ఎం శ్రీనివాస్‌రావ్, ఉపాధ్యాయులు పద్మావతి, సరళ, సరోజ, మోజెస్, ఎల్లయ్య, సతీష్ రాథోడ్, వెంకటేశ్వర్ పాల్గొన్నారు.

■ దేవరకద్ర మండలంలోని లక్ష్మీపల్లిలో ప్రాథమిక, ఉన్నత పాఠశాలల ఆవరణలో రామానుజన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. విద్యార్థులకు గణిత ప్రక్రియకు సంబంధించిన పరీక్షలు నిర్వహించారు. హెచ్‌ఎం శ్రీనివాస్, నాగేశ్వర్, మదన్‌మోహన్, చంద్రశేఖర్, విజయలక్ష్మి, సుజాత పాల్గొన్నారు.

■ హన్వాడ మండలంలోని చిన్నదర్పల్లి ప్రతిభా ఉన్నత పాఠశాల రామానుజన్ జయంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా గణిత అధ్యాపకులను శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు. ప్రిన్సిపాల్ రాజేశ్వరి పాల్గొన్నారు.

■ చిన్నచింతకుంట మండలం లాల్‌కోటలోని జెడ్పీహెచ్‌ఎస్‌లో రామాను జన్ జయంతిని పురస్కరించుకొని విద్యార్థులకు క్విజ్, ఉపన్యాస, గణిత నమూనా పోటీలను నిర్వహించారు. గెలుపొందిన విద్యార్థులను బహుమతులు అందజేశారు. ఉపాధ్యాయులను సన్మానించారు.

■ పాలమూరు యూనివర్సిటీలో రామానుజన్ జయంతి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వీసీ జీఎన్ శ్రీనివాస్ హాజరై ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ చెన్నప్ప, ఓఎస్డీ మధుసూదన్‌రెడ్డి, కంట్రోలర్ రాజ్‌కుమార్, ప్రిన్సిపాల్ చంద్రకిరణ్, రవీందర్‌రెడ్డి పాల్గొన్నారు.

■ మహబూబ్‌నగర్‌లోని ఎంవీఎస్ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన జాతీయ గణిత దినోత్సవానికి అధ్యాపకులు ప్రవీణ్‌కుమార్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. కార్యక్రమంలో భాగంగా క్విజ్, ఉపన్యాస పోటీలను నిర్వహించారు. రవీందర్‌రావు, సత్యనారాయణగౌడ్, నిరంజన్‌గౌడ్ హాజరయ్యారు.



దేవరకద్ర మండలం లక్ష్మీపల్లిలో..



రాజాపూర్‌లో..



మహబూబ్‌నగర్‌లో విద్యార్థులను సన్మానిస్తున్న గణిత ఫోరం ఉపాధ్యాయులు

ఉపాధ్యాయ వృత్తి ఉత్తమమైనది

రాజాపూర్(బాలానగర్): ఉపాధ్యాయ వృత్తి ఎంతో ఉత్తమమైనదని బాలానగర్ మండల మాజీ జెడ్పీటీసీ సాయికృష్ణ అన్నారు. శనివారం గణిత దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గణిత ఉపాధ్యాయులైన రాంచంద్రారెడ్డి, ముజఫర్ షరీఫ్, జ్యోష్నలను శాలువాలతో సన్మానించారు. అనంతరం పాఠశాలకు మైక్‌సెట్‌ను బహూకరించారు. జీహెచ్‌ఎం శంకర్, నాయకులు వెంకట్‌రెడ్డి, శంకర్‌నాయక్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కేజీబీవీ పాఠశాలలో తనిఖీలు

దేవరకద్ర: విద్యార్థినులకు నాణ్యమైన భోజనం అందించాలని అధికారులు సూచించారు. శనివారం డోకూర్ సమీపంలోని కస్తూర్బా పాఠశాలను ఎంపీడీఓ శ్రీనివాసరావు, ఎంఈఓ బలరాం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వంట గదిని పరిశీలించారు. పాత్రలను పరిశుభ్రంగా ఉంచాలని, తాజా కూరగాయలు వాడాలన్నారు. అందరూ పరిశుభ్రతను పాటించాలని, విద్యార్థినులకు ఇబ్బందుల్లేకుండా చూడాలని కోరారు. అనంతరం తరగతి గదిలోకి వెళ్లి విద్యా బోధన విధానాన్ని పరిశీలించారు.



కస్తూర్బా విద్యాలయంలో వండిన భోజనాన్ని పరిశీలిస్తున్న అధికారులు

విద్యార్థుల్లోని ప్రతిభను వెలికితీయాలి



పొన్నకల్‌లో మాట్లాడుతున్న బాలుయాదవ్

సీఎంఓ బాలుయాదవ్

అడ్డాకుల: ప్రతి విద్యార్థిలో ఏదో ఒక ప్రత్యేకత, ప్రతిభ దాగి ఉంటుందని దానిని, ఉపాధ్యాయులు దానిని వెలికితీయాలని సీఎంఓ బాలుయాదవ్ అన్నారు. శనివారం స్థానిక పొన్నకల్ ప్రాథమిక పాఠశాలలో జరిగిన పీటీఎంకు ఆయన హాజరై మాట్లాడారు. పాఠశాలల్లో అన్నిరకాల సౌకర్యాలను ప్రభుత్వం కల్పిస్తోందన్నారు. అడ్డాకుల, మూసాపేట మండలాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశాన్ని ఏర్పాటు చేసి ఆహారోత్సవాన్ని నిర్వహించారు. మాజీ ఎంపీపీ నాగార్జున్‌రెడ్డి, హెచ్‌ఎంలు నాగయ్య, వెంకటేష్, రామలింగం, జాకీర్, రవినాయక్, లక్ష్మణ్‌గౌడ్ ఉన్నారు.

ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు



కేక్‌కట్ చేస్తున్న మున్సిపల్ చైర్మన్ ఆనంద్‌కుమార్‌గౌడ్

స్టేషన్ మహబూబ్‌నగర్: రెమా వర్షిప్ సెంటర్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని హౌజింగ్‌బోర్డు కాలనీలో శనివారం రాత్రి సెమీ క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మున్సిపల్ చైర్మన్ ఆనంద్‌కుమార్‌గౌడ్ హాజరై ప్రసంగించారు. ఆయన అందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కేక్‌కట్ చేసి వేడుకల ప్రత్యేకతను చాటుకున్నారు. కౌన్సిలర్లు యాదమ్మ హన్మంతు, రామాంజనేయులు, మాజీ కౌన్సిలర్ శివశంకర్, కాలనీ అధ్యక్షులు యాదయ్యగౌడ్, నాయకులు బలరాంగౌడ్, కాశన్న, నాగేశ్ పాల్గొన్నారు.

నేడు క్రిస్మస్ విందు

స్టేషన్ మహబూబ్‌నగర్: జిల్లా కేంద్రంలోని ఎంబీసీ చర్చి ఆవరణలో కాంగ్రెస్ ప్రభుత్వం తరపున ఆదివారం క్రిస్మస్ విందు ఏర్పాటుచేసినట్లు ఎ.టైటస్ రాజేందర్ తెలిపారు. శనివారం స్థానిక ఎంబీసీ చర్చి ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈవిందులో ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి, ఇతర ప్రజాప్రతినిధులు ముఖ్యఅతిథులుగా పాల్గొంటారని తెలిపారు. ఎంబీసీ చర్చి చైర్మన్, పాస్టర్ రెవరెండ్ ఎస్.వరప్రసాద్ ప్రత్యేక ప్రార్థనలు చేస్తారన్నారు. అన్ని క్రైస్తవ సంఘాలు, క్రైస్తవ సోదరులు విందులో అధికసంఖ్యలో పాల్గొనాలని ఆయన కోరారు. క్రిస్టియన్ మైనార్టీ పట్టణ అధ్యక్షులు దాసరి శామ్యుల్, చర్చి కార్యదర్శి జేఐ.డేవిడ్, కోశాధికారి స్టిఫెన్, కేఎస్.ఎమ్మాన్యుల్‌రాజ్, క్రాంతి, సుజయ్ కుమార్, ప్రేమ్‌రాజ్, ఎంపీ.ప్రవీణ్, ఎస్‌ఈ.శామ్యుల్, మోహన్, దాసరి సుందర్ పాల్గొన్నారు.

క్రైస్తవులు అధిక సంఖ్యలో పాల్గొనాలి

కాంగ్రెస్ ప్రభుత్వ ఆధ్వర్యంలో ఆదివారం ఏర్పాటుచేసిన క్రిస్మస్ విందులో చర్చీల నిర్వాహకులు, క్రైస్తవులు పాల్గొని విజయవంతం చేయాలని డీసీసీ మీడియా సెల్ కన్వీనర్ సీజే బెనహర్ శనివారం ఒకప్రకటనలో తెలిపారు. ఎంబీసీ చర్చి ఆవరణలో ఈవిందును ఏర్పాటుచేశారన్నారు.

సాదాసీదాగా కౌన్సిల్ సమావేశం



మాట్లాడుతున్న మున్సిపల్ చైర్‌పర్సన్ పుష్పలత

- ఒక్కోవార్డులో అభివృద్ధికి రూ.లక్ష
- ఆమోదం తెలిపిన కౌన్సిల్

జడ్చర్ల టౌన్: మున్సిపల్ కౌన్సిల్ సమావేశం సాదాసీదాగా కొనసాగింది. శనివారం మున్సిపల్ చైర్ పర్సన్ పుష్పలత అధ్యక్షతన కమిషనర్ లక్ష్మారెడ్డి ఈ సమావేశం నిర్వహించారు. చైర్‌పర్సన్ ఎన్నిక తర్వాత జరిగిన తొలి సమావేశం ప్రశాంతంగానే ముగిసింది. కొందరు సభ్యులు కొన్ని సమస్యలపైన తమ వాణి వినిపించారు. మున్సిపాలిటీలో చెత్త సేకరణ సమస్యను పరిష్కరించే దిశగా అడుగులు వేశారు. 13, 24, 26 వార్డులను పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేశారు. మూడు వార్డుల్లో బయటి వ్యక్తులకు బాధ్యతలు అప్పగించాలని నిర్ణయించారు. చెత్తసేకరణకు ముందుకొచ్చే వ్యక్తి ముందుగా మున్సిపాలిటీకి రూ.50వేలు డిపాజిట్ చేయాల్సి ఉంటుంది. తరువాత తనకు కేటాయించిన వార్డులోని ప్రతి ఇంటి నుంచి రూ.50 చొప్పున వసూలు చేసి వాటిని సహాయకుడి జీతం, ఇంధన ఖర్చు భరించాల్సి ఉంటుంది. ఈ ప్రాజెక్ట్ మంచి ఫలితాలిస్తే అన్నివార్డులోని అమలు చేయాలని నిర్ణయించారు. మున్సిపాలిటీ జనరల్ ఫండ్ ద్వారా ఒక్కోవార్డులో రూ.లక్షతో అభివృద్ధి పనులు చేపట్టడానికి కౌన్సిల్ ఆమోదం తెలిపింది. ఇంటి నిర్మాణాలకు అనుమతులిచ్చే ముందు తప్పనిసరిగా సంబంధిత కౌన్సిలర్ ద్వారా సమాచారం తెలుసుకోవాలని సభ్యులు సభాదృష్టికి తీసుకువచ్చి ఆమోదం తెలిపారు. టీఎఫ్ఐడీసీ నిధులు రూ.7కోట్ల పనులు కౌన్సిలర్ల ఆమోదంతోనే జరగాలని, సంబంధిత అధికారి సమావేశానికి రావాలని నిర్ణయించారు. అన్ని శాఖల అధికారులు వచ్చే సమావేశానికి హాజరయ్యేలా చూడాలని కమిషనర్‌ను కోరుతూ తీ ర్మానించారు. అమృత్ 2.0 కింద పనులు నడవటం లేదని, తప్పనిసరిగా వాటిపై పర్యవేక్షణ చేయలని నిర్ణయం తీసుకున్నారు. మున్సిపల్ కమిషనర్, చైర్‌పర్సన్‌లు వార్డుల్లో పర్యటనలు చేయాలని, పనుల పర్యవేక్షణతో పాటు సంబంధిత వార్డు కౌన్సిలర్లును వెంటపెట్టుకుని ప్రజల సమస్య తెలుసుకోవాలని నిర్ణయించారు. వీటితోపాటు ఇతర అంశాలను చర్చించి సభ ఆమోదం తెలిపింది. సమావేశానికి వైస్ చైర్‌పర్సన్ సారిక గైర్హాజరయ్యారు.

సారా కాస్తే చర్యలు

మహమ్మదాబాద్: నాటుసారా కాస్తే చర్యలు కేసులు తప్పవని ఎక్సైజ్ శాఖ ఎస్ఐ పురుషోత్తంరెడ్డి తెలిపారు. శనివారం మండలంలోని గువ్వోనికుంటతండా పరిధిలోని మదిరెమీదితండా శివారులో సారాబట్టీలపై దాడులు చేశారు. ఈసందర్భంగా 100 లీటర్ల బెల్లంఊట, నాలుగు లీటర్ల సారా పట్టుకుని ధ్వంసం చేశారు.

విలీనం చేయాలని వినతి

స్టేషన్ మహబూబ్‌నగర్: ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలని అల్ఫైజ్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు జహంగీర్‌బాబా అన్నారు. శనివారం పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని ముఖ్యమంత్రి కార్యాలయానికి పంపారు. ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం కోసం రాష్ట్రంలో వేలాది కుటుంబాలు ఎదురు చూస్తున్నాయని తెలిపారు. సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తిచేశారు.

విద్యార్థులు ఇష్టంగా చదవాలి



జడ్చర్ల టౌన్: విద్యార్థులు ఇష్టంగా చదివి ఉన్నతంగా ఎదగాలని డీఈఓ ప్రవీణ్‌కుమార్ పిలుపునిచ్చారు. శనివారం మండలంలోని గంగాపుర జెడ్పీహెచ్‌ఎస్‌లో తల్లిదండ్రులు–ఉపాధ్యాయుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గణిత ల్యాబ్‌ను ప్రారంభించారు. హెచ్‌ఎం అనంతప్ప పాల్గొన్నారు.

తల్లిదండ్రులు శ్రద్ధ చూపాలి

కోయిల్‌కొండ: విద్యార్థుల పట్ల ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రులు శ్రద్ధ చూపాలని ప్రధానోపాధ్యాయుడు నర్సిములు అన్నారు.మండలంలోని ఇబ్రహీంనగర్ ప్రాథమిక పాఠశాలలో తెలంగాణ ఆహారోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు.

పండ్లు, స్వీట్లు పంపిణీ

స్టేషన్ మహబూబ్‌నగర్: ఆంధ్రప్రదేశ్ మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదినాన్ని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కర్నె గంగాధర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. శనివారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ అంధుల పాఠశాలలో విద్యార్థులకు పండ్లు, బ్రెడ్లు, స్వీట్లు పంపిణీ చేశారు. సీనియర్ నాయకుడు బీడీ శామ్యుల్ మాట్లాడారు. నాయకులు గంగాధర్, బీస శశిధర్, ఎల్లప్ప, మైబు, కార్తీక్‌రెడ్డి, ప్రిన్సిపాల్ రాములు పాల్గొన్నారు.

చిన్నచింతకుంట: మండలంలోని తిర్మలాపూరంలో వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అభిమానులు ఆయన జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. కురుమూర్తి స్వామి ఆలయం వద్ద అనాథలకు, వృద్ధులకు పండ్లు బ్రెడ్లు పంపిణీ చేశారు. వడ్డే మహేందర్, శ్రీనివాస్ యాదవ్, పంతులు రమేష్, టి. రాంచంద్రయ్య, రాజు, వడ్డే సత్యన్న ఉన్నారు.

సేంద్రియ వ్యవసాయంపై అవగాహన

అడ్డాకుల: రైతులుసేంద్రియ ఎరువులను వాడాలని మదనాపురం కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త రాజేందర్‌రెడ్డి అన్నారు. మూసాపేట మండల కేంద్రంలోని రైతువేదికలో అడ్డాకుల, మూసాపేట మండలాలకు చెందిన ఉపాధి హామీ కూలీలకు ఏర్పాటుచేసిన మూడురోజుల శిక్షణ కార్యక్రమం శనివారం ముగిసింది. 100రోజుల పని దినాలు పూర్తి చేసిన ఉపాధి కూలీలకు రాజేందర్‌రెడ్డి పంట్ల తోటలు, వర్మి కంపోస్టు, సేంద్రియ వ్యవసాయంపై అవగాహన కల్పించారు. ఏపీడీ మంజుల, ఎంపీడీఓ కృష్ణయ్య, ఎంపీఓ అనురాధ, ఏపీఓ పులేందర్, శిక్షణ కోఆర్డినేటర్ బాలరాజు ఉన్నారు.

అంబేడ్కర్‌ను కించపరిస్తే సహించం

చిన్నచింతకుంట: డాక్టర్ బీఆర్ అంబేడ్కర్‌ను కించపరిచేలా వ్యాఖ్యలు చేస్తే సహించమని నెల్లికొండ గ్రామ అంబేడ్కర్ యువజన సంఘం ప్రధాన కార్యదర్శి కే.గణేష్ హెచ్చరించారు. శనివారం నెల్లికొండలో ఆయన విలేకరుతో మాట్లాడారు. అమిత్‌షా వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.

హజ్ యాత్రికుడికి సన్మానం

అడ్డాకుల: మూసాపేట మండలం సంకలమద్ది గ్రామానికి చెందిన మజీద్ కమిటీ ఉపాధ్యక్షుడు మదీనా హైమాద్ హజ్ యాత్రకు వెళ్తున్నారు. శనివారం రాత్రి మూసాపేటలోని మజీదు వద్ద శాలువా, పూలమాలతో ఘనంగా సన్మానించారు. పలువురు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ఖాజామైనోద్దిన్, ఖాదర్, కలీం, అబ్దుల్లా, ముక్తార్, టైలర్ ఆబిద్, అర్షద్, స త్తార్, నిరంజన్, ఎజాజ్ తదితరులున్నారు.

పకడ్బందీగా ఇందిరమ్మ సర్వే

జడ్చర్ల టౌన్: ఇందిరమ్మ ఇళ్ల సర్వేను పకడ్బందీగా కొనసాగుతోందని ఎంపీడీఓ విజయ్‌కుమార్ ఆదేశించారు. శనివారం మండలంలోని గంగాపురంలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక కోసం జరుగుతున్న సర్వేను ఆయన పరిశీలించారు. సర్వేలో దరఖాస్తుదారుల ఇళ్లకు వెళ్లి వివరాలు తెలుసుకుని నమోదు చేయించారు. అన్నిగ్రామాల్లోనూ సర్వే చివరిదశకు చేరుకుందని తెలిపారు. ప్రస్తుతం సర్వే మాత్రమే కొనసాగుతుందని, ఎంపిక కాదని దరఖాస్తుదారులు గమనించాలన్నారు.

దేవరకద్ర: ఇందిరమ్మ ఇళ్ల సర్వేను త్వరితగతిన పూర్తిచేయాలని ఎంపీడీఓ శ్రీనివాసరావు ఆదేశించారు. పట్టణంలోని ఏడవ వార్డులో నిర్వహిస్తున్న సర్వేను శనివారం ఆయన పరిశీలించారు. కార్యక్రమంలో ఈఓ సీత్యానాయక్ పాల్గొన్నారు.

పోస్టర్ విడుదల

దేవరకద్ర: టీఎస్‌యూటీఎఫ్ ఆధ్వర్యంలో జరిగే విద్యా వైజ్ఞానిక మహాసభల పోస్టర్‌ను శనివారం దేవరకద్ర మండల వనరుల కేంద్రం వద్ద విడుదల చేశారు. నల్లగొండలో ఈనెల 28 నుంచి 30వ తేదీ వరకు 6వ విద్యా, వైజ్ఞానిక మహాసభలు జరుగుతాయని ఆయూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు శంకర్‌నాయక్, కృష్ణ తెలిపారు. ఎంఈఓ బలరాం, ప్రతినిధులు తిరుపతయ్య, శేఖర్ పాల్గొన్నారు.

సమస్యలను పరిష్కరించడమే లక్ష్యం

కోయిల్‌కొండ: ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించడమే లక్ష్యంగా టీఎస్‌యూటీఎఫ్ పనిచేస్తోందని ఆ యూనియన్ మండలాధ్యక్షుడు డి.మొగులయ్య అన్నారు. శనివారం మండలంలోని వింజామూర్ ఉన్నతపాఠశాలలో మహాసభల పోస్టర్‌ను ఆవిష్కరించారు.

ఎస్సీలకు కేటాయించాలి

భూత్పూర్: మండలంలోని ఎల్కిచర్ల సర్పంచ్ పదవి ఎస్సీలకు కేటాయించాలని ఆ గ్రామస్తులు రాష్ట్ర ఎస్సీ కమిషనర్ వెంకటయ్యకు శనివారం వినతిపత్రం అందజేశారు. కలెక్టర్, ప్ర జాప్రతినిధులకు సైతం వినతిపత్రాలు అందించినా చర్యలు తీసుకోలేదని వారు పేర్కొన్నారు.